# కర్నూలు । నంద్యాల వార్త

13 జూన్ , 2023 మంగళవారం పేజీలు 4


## స్పందన ఫిర్యాదుల పట్ల.. నిర్లక్ష్యం వహించవద్దు



నంద్యాల క్రైం, జూన్ 12, ప్రభాతవార్తః పోలీస్ స్పందనకు వచ్చిన ఫిర్యాదుల పట్ల పోలీస్ అధికారులు అలసత్వం వహించవద్దని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశించారు. చట్టపరిధిలోని సమస్యలను తక్షణ పరిష్కా రాన్ని చూపాలని తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కే oద్రమైన ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రఘువీర్‌రెడ్డి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనతో పాటు ఎస్‌బి డిఎస్పీ జెవి సంతోష్, సిఐ దస్తగిరి బాబులు ఉన్నారు. ఎస్పీ మాట్లాడుతూ స్పందనకు 95 ఫిర్యాదులు స్వీకరించామ న్నారు. జిల్లాలో నలుమూలల నుంచి విచ్చేసిన ఫిర్యాదుదారులు సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సబంధిత అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరిధి లోని ఫిర్యాదుదారుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అదేశించారు. స్పందనకు వచ్చే ఫిరా ్యదులు మళ్లి పునరావృతం కాకుండాచూడాలని అదేశించారు. స్పందనలో ఎక్కువగా సివిల్ తగాదాలు, అత్తారింటి వేదింపులు, అన్నదమ్ముల మధ్య అస్తి తగాదాలు ఉన్నాయి. బెతంచెర్ల పట్టణానికి చెందిన ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు సంబంధించిన ఉద్యోగి కరెంట్‌షాక్ తగలడం వల్ల కిందపడి అపరేషన్ జరిగినా నడవలేని స్థితిలో పోలీస్‌స్పందన కార్యక్రమానికి వచ్చారు. సదరు వ్యక్తితో ఎస్పీ స్వయంగా సమస్యను తెలుసుకొని తన ఛాంబర్ నుంచి బయటకు వచ్చి సమస్యను విన్నారు. సంబంధిత అధికారులను తక్షణమే సమస్య పరిష్కరించాలని అధికారులకు అదేశించారు జిల్లాలోని సబ్ డివిజన్ పరిధిలోని కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారని అధికారులను అదేశించారు. స్పందనకు వచ్చిన ఫిర్యాదుదారులకు ఓంకార దేవస్థానం భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో దిశ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ దానమ్మ, త్రీటౌన్ సిఐ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## జాతరను తలపించిన.. పుట్టినరోజు వేడుకలు..!

- బసాపురం బంగరు కొండ..ఆదోనికి నీవే అండాదండా అంటు గానాలు..
- వచ్చే ఎన్నికల్లో ఆదోని అసెంబ్లీ నుండి పోటీకి సిద్ధం..అంటూ పుట్టినరోజు సందర్భంగా ప్రకటించిన ఏసి శ్రీకాంత్‌రెడ్డి

2లో

**ప్రముఖ పారిశ్రామికవేత్త,మాజీ ఎంపిపి,ఆదోని ప్రజలకు సుపరిచితుడు ఏసి శ్రీకాంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం తన స్వగృహంలో అభిమానులు, అనుచరులు, కుటుంబసభ్యుల నడుమ జాతరను తలపించేలా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు,మహిళలు వేల మంది హాజరయ్యి ఆ ప్రాంతమంతా పుట్టినరోజుతో పాటు రాజకీయ వేడిసెగ మొదలైందని చెప్పొచ్చు.**

ఆదోని,జూన్ 12,ప్రభాతవార్త ఉదయం అల్పాహారంతో మొదలు తన అభిమానులు స్వచ్ఛంధంగా రక్తదానం చేసి గోపి బ్లడ్ బ్యాంకుకు అందించారు. 68సంIIల వయసు ఉన్న బద్రిస్వామి రక్తదానం చేసి శ్రీకాంత్‌రెడ్డిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నాడు. శ్రీకాంత్ రెడ్డిపై ఉద్యమగానాలతో, పద్యా లతో, గజమాలలు, పూలమాలలు,కేకులతో కోలాహలంగా మారింది. బసాపురం బంగరుకొండా..ఆదోనికి నీవే అండ..నీ మాటే మాకు అజెండా..సాగించుము పార్టీ జెండా..అంటూ లైవ్‌లో మాలపల్లి ఆంజనేయులు గానంతో పాడిన పాటకు అభిమానులు హర్షధ్వానాలు కొట్టారు. శ్రీకాంత్‌రెడ్డి తన అభిమానులను,ఆదోని ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎన్నికల్లో ఎన్ని తలలు మారినా,తరాలు మారినా,ఆదోని తలరాతను గత మూప్పైనలబై ఏళ్లకుపైగా ఎవ్వరు మార్చలేకపోయారన్నారు. పట్టణ నడిబొడ్డు బంగారు బజారు,జేఎల్‌బి మార్కెట్ పరిసరాల్లో కనీసం వాహనం కూడా నడపలేని దౌర్భాగ్య స్థితిలో మనం ఉన్నామన్నారు. పారిశ్రామికంగా, మార్కెట్ యార్డు పరంగా ఆదోని రెండో ముంబాయిగా పేరుగాంచినా చట్టసభల్లో ఎన్నుకున్న నాయకులు గళమెత్తలేక సత్తువలేని నాయకులకు ఇన్నాళ్లు మనం పట్టంగట్టామన్నారు. అభివృద్ధికి నోచుకోని ఆదోనిగా పాలకుల వైఫల్యం వలన ఆదోని చరిత్రకెక్కిందన్నారు. ప్రజల్లో చైతన్యం రావాలి..తిరుగుబాటు మొదలవ్వాలని..ఆదోని గడ్డ మూడో వ్యక్తిని కోరుకుంటుందన్నారు. కొత్త నీరు రావాలంటుంది ప్రతి బడుగు,బలహీన వర్గాలు,మైనార్టీ,బిసిలు,యువత ముందుకు రావాలన్నారు. ఆర్‌సిసిలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాయలసీమ హక్కులకై తాగు,సాగునీరు ప్రాజెక్టులకై పోరాడాము నాయకులందరిని కలిసాము, బహిరంగ సభలు పెట్టి ప్రభుత్వాలను నిలదీశామన్నారు. 2024ఎన్నికల్లో ఆదోని అసెంబ్లీ అభ్యర్థిగా ప్రధాన పార్టీ నుండి బదిలోకి దిగి ప్రజాసమస్యలను చట్టసభల్లోనే తేల్చుకుందామని నిర్ణయించుకున్నానని పుట్టిన గడ్డకు రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందన్నారు. ఆదోని ప్రజలు

## జగనన్న విద్యాకానుక.. విద్యార్థులకు, తల్లిదండ్రులకు వరం..!

### - ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**జగనన్న విద్యాకానుక విద్యార్థులకు, తల్లిదండ్రులకు వరమని కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆదోని పట్టణంలోని మున్సిపల్ స్కూల్‌లో జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆదోనిలో 133 స్కూళ్లలో 31,952 మంది విద్యార్తులకు జగనన్న విద్యా కానుక కిట్లను నాలుగో విడత కింద అందజేసినట్లు చెప్పారు. నోటు పుస్తకాలు, బూట్లు, మూడు జతల స్కూల్ యూనిఫాంలు, బ్యాగ్, బెల్ట్, ఆక్స్‌ఫర్ట్ డిక్షనరీ, పిక్టోరియల్ డిక్షనరీ, 2 జతల సాక్స్, టెక్స్ బుక్‌లు సహా మొత్తం 9 వస్తువులను జగనన్న కిట్లలో ఉంచి అందించినట్లు చెప్పారు.**



ఆదోనిటౌన్, జూన్12, ప్రభాతవార్త ; కర్నూలు జిల్లా మొత్తం 25 మండలాల్లోని 1493 పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న మొత్తం 2,93,955 మంది విద్యార్థులకు విద్యాకానుక కిట్లను అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు చిన్నతనంలో సహజంగా ఉండే సూక్ష్మమైన అంశాన్ని సైతం గుర్తించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జగనన్న విద్యాకానుకకు శ్రీకారం చుట్టారన్నారు. తమకు లేదనే బాధ లేకుండా విద్యార్థులందరికీ సమానంగా అన్ని సదుపాయాలు ఉండాలనేదే జగనన్న విద్యాకానుక ఉద్దేశమన్నారు. నాడు-నేడు ద్వారా రాష్ట్రంలో 40 వేల పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. గత నాలుగేళ్ల క్రితం వరకు టాయిలెట్ల వసతి సహ మౌలిక సదుపాయాలు సమగ్రంగా లేని పరిస్థితిని మంత్రి ప్రస్తావించారు. అనంతరం ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. బల్బ్‌ని కనిపెట్టి యావత్ ప్రపంచానికి వెలుగులు పంచిన శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ చిన్ననాటి కథను చెప్పి మంత్రి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. నచ్చిన రంగంలో స్వేచ్ఛగా రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కనీస వసతులు లేని కాలంలోనూ కష్టపడి విజయం సాధించిన వారెందరో ఉన్నారన్నారు. ఇప్పుడుప్రరభుత్వం అందిస్తున్న అవకాశాలను, సదుపాయాలను వినియోగించుకుంటూ చదవడం మాత్రమే పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సీ మధుసూదన్, జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ సృజన, సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్, డీఈఓ రంగారెడ్డి, సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి వేణుగోపాల్, పురపాలక కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శాంతి, ఎంపీపీ దానమ్మ, తహసీల్దార్ వెంకటలక్ష్మి, మండల విద్యాధికారి శివరాములు, పురపాలక పాఠశాల హెచ్‌ఎం మల్లికార్జున, విద్యార్థినీ, విద్యార్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పందనతోనే సత్వర న్యాయం..!

**: జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్**

కర్నూలు క్రైమ్,జూన్,12,ప్రభాతవార్త ః స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం 81 ఫర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని మా కుమారునికి మిలిటరీ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి మోసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కోడుమూరు మండలం పులకుర్తి గ్రామానికి చెందిన కృష్ణ ఫిర్యాదు చేశారు. కర్నూలు కు చెందిన ఒక కళాశాల యాజమాన్యం ఇంటర్మిడియట్ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బనగానపల్లెకు చెందిన మధుకళ్యాణ్ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు,లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు సిఐలు తదితరులు పాల్గొన్నారు.



## వర్షాల నేపథ్యంలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

### - ఆంధ్ర,కర్ణాటక సరిహద్దు మోక సమీపంలోని హగరి అక్వడిక్ట్ పనులు పర్యవేక్షించిన మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్,గుమ్మనూరు జయరాం



ఆలూరు,జూన్ 12,ప్రభాతవార్త : వర్షాల నేపథ్యంలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, గుమ్మనూరు జయరాంలు అన్నారు. సోమవారం కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా బదినెహాల్ గ్రామ సమీపంలో వేదావతి నదిపై 700మీటర్ల బ్రిడ్జి ఎల్ఎల్‌సి కెనాల్‌లోని బ్రిడ్జి నందు ఉన్న 15వ పిల్లర్ వద్ద జరుగుతున్న పనులను తుంగభద్ర బోర్డు ఎస్‌ఈ శ్రీకాంత్‌రెడ్డి,ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు నీలకంఠరెడ్డిలతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర-కర్ణాటక సరిహద్దు మోక సమీపంలోని హగరి నది వద్ద అక్వడిక్ట్ వద్ద సాగుతున్న పనుల ప్రస్తుత పరిస్థితిని వారు పరిశీలించారు. ఇటీవల వర్షాలు,వరదలు అనంతరం నదివద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక పిల్లర్లను పరిశీలించారు. రైతుల పంటలకు సాగునీటికి ఇబ్బంది లేకుండ తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పిల్లలను మంత్రులు ఇద్దరు కలిసి పర్యవేక్షించారు. వాణి విలాస సాగర ప్రాజెక్టు పూర్తి పూర్తిగా నిండడం,వరద ప్రవాహం,అకారణంగా భైరవాణి తిప్ప ప్రాజెక్టు నిండడం,హగరిలో సామర్థ్యానికి మించి నీరు వచ్చిన సమయంలో అధికారులు స్పందించి రైతులకు ఏ ఒక్క రైతుకు నష్టం కలుగకుండ పంటల్ని కాపాడిన తీరును అధికారులు మంత్రులకు క్షుణ్ణంగా వివరించారు. ఖరీఫ్ పంట అనంతరం శాశ్వత మరమత్తులను 9నుంచి 16స్థంబాల వరకు ప్రారంభించి ఇప్పటికే 75శాతం పనులను పూర్తి చేసినట్లు అధికారులు వివరించారు. అయితే వర్షాకాలం నేపథ్యంలో మిగతా పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రులు తుంగభద్ర బోర్డు ఎస్ఈ శ్రీకాంత్‌రెడ్డిని ఆదేశించారు. ఎల్ఎల్‌సి కెనాల్ నిర్మాణం చేపట్టి కర్ణాటకతో పాటు ఏపిలోని కర్నూలు జిల్లా ఆలూరు,ఆదోని,ఎమ్మిగనూరు నియోజకవర్గాలకు సాగు,తాగునీరు అందించే ఏకైక జీవనాడిని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,ఇరిగేషన్ శాఖ కర్నూలు సూపరింటెండెంట్ ఇంజనీరు రెడ్డి శేఖర్‌రెడ్డి,తుంగభద్ర ప్రాజెక్టు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శైలేశ్వర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్త సంచికను ఆవిష్కరించడం.. అదృష్టంగా భావిస్తున్నా..

### - ఆర్‌సిసి వర్కింగ్ ప్రెసిడెంట్, పారిశ్రామికవేత్త శ్రీకాంత్‌రెడ్డి



ఆదోని,జూన్ 12,ప్రభాతవార్త నా పుట్టినరోజు సందర్భంగా వార్త తెలుగు జాతీయ దినపత్రిక 27వ సంచికను ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని ఆర్‌సిసి వర్కింగ్ ప్రెసిడెంట్,ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదోని ఆర్‌సి ఇంచార్జ్ రమేష్‌రెడ్డి బల్లారపు ఆద్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ కత్తి కన్న కలం గొప్పదంటూ,ప్రజా సమస్యలను తన అక్షరాలతో తీరుస్తూ పార్టీలకతీతంగా ప్రజాక్షేత్రంలో ఎప్పటికప్పుడు సంచలనాల కథనాలతో వార్త పాఠకుల మదిలో చెరగని ముద్ర వేసుకుందన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ గిరీష్ సంఘీ ఆలోచనలతో 1993లో ప్రయాణం మొదలైన వార్త అనతికాలంలోనే జాతీయ తెలుగు దిన పత్రికగా వెలిగిందన్నారు. పత్రికా రంగంలో ఎన్ని పత్రికలు ఉన్నా వార్త పత్రిక ప్రత్యేక స్థానాన్ని సంపాదించి నేడు 27వ వసంతంలోకి అడుగిడుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిసి జాయింట్ సెక్రటరీ రాజు,విజయ్‌భాస్కర్‌రెడ్డి,పిడిఎస్‌యు నాయకుడు తిరుమలేష్,బసవ,బద్రిస్వామి తదితరులున్నారు.

## వానరం దాహార్తి తీర్చిన పోలీసన్న

**: అభినందిస్తున్న ప్రజలు**

2లో



**ప్యాపిలి జూన్12(ప్రభాతవార్త):** అసలే ఎండకాలం.. మండుతున్న ఎండలు..నోరున్న మానవులే దాహార్తిని తీర్చుకోవడం కోసం తాపత్రపడుతున్నారు. నోరులేని మూగజీవులు తాగునీటి కోసం పడుతున్న వేధన వర్ణాతీతం..అసలే దప్పికతో ఉన్న వానరం పిల్లను చంకలో పెట్టుకుని దాహర్తిని తీర్చుకోవడం కోసం ఏకంగా పోలీసుస్టేషన్ వద్దకే చేరింది. ఎదురుగా కుర్చీలో కూర్చున్న పోలీసన్న వైపు దీనంగా చూసి తాగడానికి నీళ్ల ఇవ్వండి

## జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణిలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

### - విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు అందించాలి : జిల్లా కలెక్టరు



నంద్యాల విద్య, జూన్ 12, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభించిన రోజే విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన కిట్లు పంపిణి చేయాలని అదేశించడంతో కిట్ల పంపిణిలో మిస్‌మ్యాచ్ కాకుండా పకడ ్బంది చర్యలు తీసుకోవాలని అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ హెచ్చరించారు. సోమవారం నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జిల్లా విద్యాశాఖాధికారి మ రెడ్డి అనురాధ ఆధ్వర్యంలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు కలెక్టరు పంపిణి చేశారు. జిల్లాలో అన్ని పాఠశాలల్లో జెవికె కిట్లు పంపిణి చేయాలని సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలు, తరగతి ఉపాధ్యాయులను అదేశించారు. విద్యార్థులకు పంపిణి చేసిన ద్విబాష (బైలింగ్వాల్ టెస్టు బుక్కులు) ఇంగ్లీషు, తెలుగులో ముద్రించిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫాం క్లాత్ ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు స్కూల్ బ్యాగులను కలెక్టరు పరిశీలించారు. కిట్ల పంపిణిపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని అధికారులను సూచించారు. 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు పంపిణి చేసే టెస్టు బుక్కులలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని పేర్కొన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు, తెలుగు మీడియం వారిగి వచ్చిన పాఠ్య పుస్తకాలను విడి విడిగా పంపిణి చేయాలని అదేశించారు. విద్యార్థులకు ఇస్తున్న రాగిజావలను కలెకరు పరిశీలించి విద్యార్థులకు అందజేస్తు తాను కూడ స్వీకరించారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి లలిత, పాఠశాల హెచ్‌ఎం సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించండి

**: అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కారం చూపండి**

**: సంబంధిత అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య**



**కర్నూలు, జూన్ 12, ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని నాణ్యతతో గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ నాగేశ్వరరావు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును నాణ్యతతో గడువులోగా పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాంకి సంబంధించి రీ ఓపెన్ అయిన వాటికి సరైన రీతిలో ఎండార్స్మెంట్లు ఇచ్చి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు రీ ఓపెన్ శాతాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఎమ్మెల్యే తోగరు ఆర్డర్ పేరు చెబితే నేను పనిచేయను..!

### - ఎంపీడీఓ జీఎన్ఎస్ రెడ్డి

**ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఎమ్మెల్యే తొగరు ఆర్థర్ పేరు చెబితే నేను పని చేయనని నన్ను బ్లాక్‌మెయిల్ చేయవద్దని ఎంపీడీఓ జీఎన్ఎస్ రెడ్డి తేల్చి చెప్పారు. మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వా చిన్నమల్లారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదేల నాగతులసిరెడ్డిలతో పాటు పది మంది అధికార పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీడీఓతో కీలక సమావేశం జరిగింది.**



మిడుతూరు, జూన్12, ప్రభాతవార్త ; అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులమైన తమకు జరగాల్సిన పనులు జరగడంలేదని, మండలంలోని పలు గ్రామాలకు నీరు సరఫరా చేస్తున్న సమ్మర్ స్టోరేజ ట్యాంకు నిర్వాహకులు సక్రమంగా పనిచేయనందున మార్చాలని, అలాగే బైరాపురం గ్రామానికి చెందిన వలంటరీ విజయ్ పేరు పైన ఇటీవల కేసు నమోదు అయినా అతనిని విధుల నుంచి తొలగించాల్సి ఉన్నా తొలగించకపోవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి చెడ్డ పేరు వస్తుందని, ఇది ప్రతిపక్షాలకు ఒక ఆయుధంగా మారుతుందని చెప్పినా వీటిపై ఎలంటి స్పందన లేదని ఎంపీడీఓ పై అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తారు. ఒక వలంటీర్‌ని తొలగించాలంటే కొన్ని నిబంధనలు ఉన్నాయని, వాటి ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వలంటీర్‌లపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఎంపీడీఓ చెప్పారు. వలంటరీపై కేసు నమోదు చేసినా ఇంకా విచారణతో ఏమి పని ఉందని మీరు నిర్లక్ష్యం వహిస్తున్నారని సర్పంచులు ఎంపీడీఓ వాగ్వాదానికి దిగారు. దీంతో విసుగు చెందిన ఎంపీడీఓ ఎదురుదాడికి దిగారు. మీరు అంతా నాపై ఒత్తిడి తెస్తున్నారు, ఎంపీపీ, జెడ్పీటీసీ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్, సింగిల్‌విండో చైర్మన్, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు నాపై రోజూ ఒత్తిడి తెస్తున్నారని, నన్ను ఇలా బ్లాక్ మెయిల్ చేస్తే నేను ఒప్పుకోనని మీరందరూ నాపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి, నీ సేవలు ఇక చాలు అని చెబితే నేను వెళ్లిపోతానని ఎంపీడీఓ అన్నారు. దీంతో గదిలో కొద్దిసేపు నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. అలాంటి వలంటీరీ వలన అందరికీ చెడ్డపేరు అని దానిని మీరు అర్థం చేసుకోవడంలేదని సర్పంచులు అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శితో నివేదిక తెప్పించుకొని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఎంపీడీఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షుడు నభిరసూల్, సర్పంచులు తమ్మిదల ఉసారాణి, ఫణిభూషణరెడ్డి, గొల్లవారి భూదేవి, జయలక్ష్మమ్మ, హరిత, స్వామిరెడ్డి, రామచంద్రుడు, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, రామచంద్రారెడ్డి, హరిసర్వోత్తమరెడ్డి తితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులతో మర్యాదగా ఉండాలి

**: నాలుగు జిల్లాల ఎస్పీలతో డిఐజి సెంథిల్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్**

2లో



# చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డికి పెరుగుతున్న ఆదరణ..!

- చల్లా ఆశయాలతో చల్లా రాజకీయ వారసుడిగా అడుగులు
- కుటుంబంలోని ముఖ్య నాయకులతో కలిసి కార్యక్రమాలు





**అవుకు, జూన్12, ప్రభాతవార్త:** ఐదు దశాబ్దాలుగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రాముఖ్యత సంతరించుకున్న చల్లా కుటుంబానికి ప్రజలకు, అభిమానులకు అండగా, చల్లా ఆశయాలకు చల్లా వారసుడిగా చల్లా విఘ్నేశ్వరరెడ్డి అడుగులు వేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చల్లా పేరు తెలియనివాళ్లు లేరు. ప్రజల్లో చల్లా కుటుంబానికి ఒక విశేష ఆదరణ, ప్రత్యేక గుర్తింపు ఉంది. కొద్ది కాలంలోనే చల్లా కుటుంబం ఇద్దరు నాయకులను కోల్పోయి శోకసంద్రంలో ఉన్నప్పుడు చల్లా వారసత్వాన్ని మరియు నాయకత్వాన్ని ముందుకు కొనసాగించడానికి చల్లా పెద్ద కుమారుడు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి ముందుకు వచ్చారు. మళ్లీ చల్లా పేరు బనగానపల్లె నియోజకవర్గంలో ప్రతిధ్వనిస్తుందంటే కారణం చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డినే. చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి అవుకు ప్రజలకు అందుబాటులో ఉంటూ యోగక్షేమాలు తెలుసుకునే నాయకుడిగా గుర్తింపు పొందారు. తన దగ్గరకు వచ్చినవారిని ఆప్యాయంగా పలకరిస్తూ ఆప్తుడయ్యారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అభిమాననేతగా మారారు. తండ్రి వారసత్వాన్ని, పౌరుషాన్ని కలగలుపుకుని తండ్రికి, తమ్ముడికి ఏమాత్రం తగ్గకుండా ప్రజల సమస్యల పరిష్కారంలోను, ప్రజల సుఖదుఃఖాల్లోను ప్రజలతో కలిసి ప్రజల కోసం ముందుండే నాయకుడు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి .ప్రజలకు ఏ కష్టమొచ్చినా ప్రజలు ముందుగా చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి వద్దకు వచ్చి ఆ కష్టాన్ని తెలియజేస్తున్నారు. చల్లా కుటుంబంలోని ముఖ్య నాయకుడైన చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి, కేడీసీసీ చైర్మన్ చల్లా విజయ్‌భాస్కర్‌రెడ్డి, అవుకు పట్టణ ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, అవుకు పట్టణ మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డిలను కలగలుపుకుని వారితో కలిసి చల్లా ఆశయాల కోసం చల్లా వారసుడిగా ప్రజల్లోకి వెలుతూ ప్రజల సుఖదుఃఖాల్లో పాలుపంచుకుంటున్నారు. రెండు దశాబ్దాలుగా బనగానపల్లె నియోజకవర్గం గెలుపును చల్లా కుటుంబం శాసిస్తూ వస్తుంది. కాని చల్లా కుటుంబం ఇద్దరు ముఖ్య నాయకులను కోల్పోయింది. దీంతో ప్రజలందరూ చల్లా కుటుంబ ఆధిపత్యం ముగిసిందని అనుకుంటున్న తరుణంలో చల్లా రామకృష్ణారెడ్డి పెద్ద కుమారుడు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి చల్లా ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ముందుకు వెలుతున్నారు. చల్లా కుటుంబంలోని ముఖ్య నాయకులను కలగలుపుకుని చల్లా వారసుడిగా చల్లా ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలు మెచ్చిన నాయకుడిగా అంచెలంచెలుగా ఎదుగుతున్నారు. చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి కొద్ది కాలంలోనే ముఖ్య నాయకుడిగా ఎదిగారు. చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి అవుకు మండల అభివృద్ధి కోసం తన సొంత నిధులతో అనేక కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా అవుకు పట్టణంలోని శ్రీలక్ష్మిసమేత చెన్నకేశవ స్వామి రథ నిర్మాణం కోసం కుటుంబ సభ్యుల సహకారంతో రూ.40లక్షలతో కార్యరూపం దాల్చారు. అలాగే చెన్నకేశవస్వామి తిరుణాల సందర్భంగా ఏర్పాటుచేసిన దూలపు పందేలల్లో గెలుపొందిన వృషభాలకు మొత్తం రూ.2,10,000లను బహుమతులుగా అందజేశారు. అదే విధంగా అవుకు శివార్లలో ఉన్న ఎస్సార్బీసీ కాలనీలో అభివృద్ధి కోసం మరియు తాగునీటి కోసం రూ.3,20,000లను అందజేశారు. అవుకు పట్టణ ముస్లిం కోసం షాదిఖానా నిర్మాణానికి కృషి చేస్తానని ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ప్రజలు సరైన తాగునీరులేక ఇబ్బందులు పడుతుంటే తన సొంత నిధులు రూ.9లక్షలతో పైప్‌లైన్లను ఏర్పాటుచేసి ప్రజల తాగునీటి సమస్యను తీర్చారు. అలాగే జునుంతల, కొండమనాయునిపల్లె మినరల్‌వాటర్ ట్యాంకు కోసం రూ.10లక్షలను అందజేశారు. అవుకు మండల రైతులు నకిలీ విత్తనాలతో మోస పోవడంతో రైతుల పక్షాన పోరాడి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టారు. అలాగే గత పది సంవత్సరాల నుండి మండలంలోని ఉప్పలపాడు, జునుంతల, కొండమనాయునిపల్లె పాడి రైతుల పశువులు అనారోగ్యంతో చనిపోతుండగా వాటి పరిష్కారం కోసం వారానికి రెండుసార్లు ఆయా గ్రామాలల్లో పశువు వైద్యులు వచ్చి పశువుల ఆరోగ్యానికి తగు చర్యలు చేపట్టేందుకు కృషి చేశారు. అలాగే నెలకొకసారి అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తు వస్తున్నారు. అదే విధంగా అవుకు పట్టణంలోని హైస్కూల్ నందు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. వీటితోపాటు ప్రభుత్వ కార్యక్రమాలల్లో చురుగ్గా పాల్గొంటూ వస్తున్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంతోపాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రజల మన్ననలను పొందుతున్నారు. చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి ఉన్నత చదువులు ముగిసిన తరువాత హైదరాబాద్‌లో వ్యాపారాలు చేసుకుంటూ ఉండేవారు. ఆయన తండ్రి చల్లా రామకృష్ణారెడ్డి మరియు తమ్ముడు చల్లా భగీరథరెడ్డి కొద్ది కాలంలోనే అకాల మరణం చెందారు. అనంతరం చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి తన తండ్రి ఆశయాల కోసం రాజకీయ ప్రవేశం

## నాయకులు చేసిన తప్పిదాల వల్ల విద్యావ్యవస్థ నిర్వీర్యం

– బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషిచేద్దాం



**నంద్యాల విద్య, జూన్ 12, ప్రభాతవార్త:** బాలకార్మిక వ్యవస్థను నిరూ మూలించాలంటే సమిష్టి కృషితో సాధ్యమవుతుందని గతంలో బ్రిటిష్ పరిపాలన మూలంగా విద్యావ్యవస్థ చాల మారిపోయిందని శ్రీరామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి. రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం డిగ్రీ, పిజి కళాశాలల్లో బాలకార్మిక దినోత్సవం విద్యాసంస్థల సంచాలకులు హేమంతరెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న విద్యార్థులు అందరు సభ్యత, సంస్కారం నేర్చుకోవాలని నోబుల్ బహుమతి గ్రహీత మార్గరేట్ ఎలిజబెత్ దేశంలోని బాలికలందరికి విద్య అందడం లేదని బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను రూపొందించి అభివృద్ధికి పునాది వేశారని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి సమాజానికి ఏదో ఒక సర్వీసు చేయాలని సూచించారు. మన నాయకులు చేసిన తప్పిదాల వల్ల ఈరోజు మనం నష్టపోతున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తు తరం విద్యార్థుల మీదే ఆధారపడి ఉందని ప్రతిఒక్కరు విద్యతో పాటు సహాయ గుణం అలవర్చుకోవాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థ నిరూ మూలనకు విద్యార్థులు సిఎస్‌సి ప్రాజెక్టును చేశామని తెలిపారు. సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24న జరిగే చర్మకారుల జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

**ఆదోని రూరల్, జూన్ 12, ప్రభాతవార్త :** ఈ నెల 24న ఎమ్మిగనూరు పట్టణంలో జరిగే జిల్లా చర్మకారుల ప్రథమ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఏపి చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు అంథోని, గుంటప్ప అనుబంధ సంఘం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి తిక్కప్పలు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని శ్రీనివాసభవన్ కూడలి దగ్గర ఉన్నటువంటి చర్మకారులతో చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా మహాసభకు సంబంధించిన కరపత్రాలను చర్మకారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరాని సమాజమంటూ మమ్మల్ని దూరముంచినా..మీరెల్లే దూరం తెలియకుండా మీ కాళ్లకు జోళ్లు చేసిచ్చిన త్యాగజీవులు చర్మకారులని కొనియాడారు. చర్మకారుల బతుకుల్లో సమూల మార్పు దిశగా ఉద్యమించి సాధించేందుకు జిల్లావ్యాప్తంగా ఉన్న చర్మకారులంతా కూడగట్టి మరో సామాజిక ఉద్యమాన్ని నిర్వహించేందుకై ఈ నెల 24న ఎమ్మిగనూరుకు చర్మకారులు అధికంగా తరలివచ్చి మహాసభను జయప్రదం చేయాలన్నారు.

## వికలాంగులకు పెన్షన్ రూ.6 వేలకు పెంచాలి

**వెలుగోడు, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వికలాంగులకు పెన్సన్‌ను రూ.6 వేలకు పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రవూఫ్ డిమాండ్ చేశారు.. సోమవారం స్తానిక తహాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పక్క రాష్ట్రమైన తెలంగాణాలో రూ.3116 ఉన్న పెన్సన్‌ను ముఖ్యమంత్రి కె.సి.ఆర్. రూ.4116కు పెంచారని ఏపిలో కూడ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ధరలకు అనుగుణంగా వికలాంగుల ఇబ్బందులను గుర్తించి వెంటనే రూ.6వేలకు పెంచాలని ఆయన కోరారు. అలాగే వికలంగుల సంక్షేమ శాఖకు కమీషనర్, పీడిని ఏర్పాటు చేయాలని, వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంతియజ్, పుష్పలత, లక్ష్మయ్య, మన్సూర్, ఖలీలు, విజూస్ తదితరులు పాల్గొన్నారు.

## గేదె రెండు తలల బిడ్డకు జననం



**దేవనకొండ, జూన్ 12, ప్రభాతవార్త :** కాలగమనంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా రోజురోజుకు వింత పోకడలతో వింత జననాలు జరుగుతున్న నేపథ్యంలో గేదె రెండు తలలతో ఒక దూడకు జన్మనిచ్చిన సంఘటన మండల పరిధిలోని బి సెంటర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఆ గ్రామానికి చెందిన పెద్ద కర్రన్న కుమారుడు పెద్ద నరసన్న మూడు గేదెలను పోషిస్తున్నాడు. అయితే అందులో ఒక గేదె ప్రసవం జరుగగా రెండు తలలు కలిగిన దూడకు జన్మనిచ్చింది. జన్మించిన దూడకు రెండు తలలతో పాటు నాలుగు చెవులు, నాలుగు కళ్లు, రెండు ముక్కులు ఉన్నాయి. రెండు తలలతో కూడిన గేదె దూడను ఎప్పుడు చూడలేదని గ్రామస్తులన్నారు. ఈ దూడను చూడడానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు తండోపతండోలుగా తరలివచ్చి చూశారు. అయితే డాక్టర్లు మాత్రం ఇదంతతా జన్యులోపం వల్లే ఇలాంటి జననాలు జరుగుతాయన్నారు.

## హొళగుంద-ధణాపురం రోడ్డు పనులు పూర్వయ్యే వరకు మా పోరాటం ఆగదు

**హొళగుంద, జూన్ 12, ప్రభాతవార్త :** హొళగుంద-ధణాపురం రోడ్డు పనులు పూర్వయ్యే వరకు మా పోరాటం ఆగదని జేఏసి కన్వీనర్ గవిసిద్దన్నగౌడ్, ప్రెసిడెంట్ హెచ్ అబ్దుల్ హమీద్, సెక్రటరీ కన్నారావులు అన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో తహశీల్దార్ హుసేన్‌సాబ్, ఎంపిపి నూర్జహాన్, సర్పంచ్ చలవాది రంగమ్మలకు వితినపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోకాల్లోతు గుంతలతో కంకర తేలిన రాళ్లలో ప్రయాణానికి వీలులేకుండ మారిన రోడ్డుకు మరమత్తులు చేయాలని పేర్కొన్నారు. అలాగే ఏపిఎస్ ఆర్టీసి అధికారులు బస్సు నిలిపివేసి ఈ రోడ్డు వాహనాలు తిరగడానికి పనికి రాదని చెప్పినా హొళగుంద-ధణాపురం రోడ్డు నిర్మాణ సాధన కోసం హొళగుంద మండల ప్రజల కుల, మత, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలతో రోడ్డు నిర్మాణ సాధన కోసం మరియు గ్రామాల అభివృద్ధి కోసం జేఏసి ఏర్పడిందన్నారు. జేఏసి ఆద్వర్యంలో హొళగుంద ధణాపురం రోడ్డు నిర్మాణం కోసం ప్రయత్నం, పోరాటం, ఉద్యమం అదేవిధంగా మొదటి ప్రయత్నంగా పనులు మొదలుపెట్టి అర్థాంతరంగా ఆపేసిన హొళగుంద ధణాపురం రోడ్డు నిర్మాణ పనులు వెంటనే మొదలుపెట్టి పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే హొళగుంద ధణాపురం రోడ్డు తారు రోడ్డు నిర్మాణం వ్యయం ఎంత..టెండర్ అగ్రిమెంట్ తేదీ..పని మొదలుపెట్టిన తేదీ..పని పూర్తి చేయాల్సిన తేదీ..నిర్ణీత సమయంలో పని పూర్తి చేయకపోతే..అదనంగా ఇచ్చే సమయం(గ్రేస్ పీరియడ్) ఎంత..అని ఖచ్చితంగా రోడ్డుపై ఒక బోర్డులో పొందుపరచాలన్నారు. ప్రస్తుతం మొదలుపెట్టిన పని ఎంతవరకు జరిగిందో ఆర్‌అండ్‌బి అధికారులు నమోదు చేసిన పని వివరాలు కాంట్రాక్టర్‌కు పనికి సంబంధించిన పనులు పెట్టినారా..పెట్టింటే ఎంత చెల్లించారు..ఎప్పుడు పూర్తి చేస్తారు..తదుపరి పూర్తి వివరాలు సంబంధిత అధికారుల ద్వారా ప్రజా ప్రయోజనార్థం పత్రికల్లో ప్రచురించాలని డిమాండ్ చేశారు.

## ఆర్‌అండ్‌బి అధికారులపై చర్యలు తీసుకోవాలి

**తుగ్గలి, జూన్ 12, ప్రభాతవార్త :** తుగ్గలి నుండి పెరవలి రోడ్డులు పనులు నిర్వహించని ఆర్‌అండ్‌బి అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు అన్నారు. సోమవారం తుగ్గలి-పెరవలి రోడ్డులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుగ్గలి నుండి పెరవలి రోడ్డు రైల్వేస్టేషన్ దాకా ఆర్‌అండ్‌బి రోడ్డు బాగా దెబ్బతినిందన్నారు. కేవలం మట్టి, కంకర వేసి వదిలేశారని దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. గత రెండు నెలల నుండి కేవలం మట్టి, కంకర వేశారు తప్ప తారు రోడ్డు వేయకపోవడం విచారకరమన్నారు. రోడ్డు సరిగా లేకపోవడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉందన్నారు. ఇప్పటికే వాహనదారులు చాలా ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తమ ఆవేదనను వెలిబుచ్చారు. తుగ్గలి నుండి పెరవలి రోడ్డు రైల్వేస్టేషన్ దాకా రోడ్డు గుంతల గుంతలుగా ఉన్నప్పటికీ మరమత్తుల పేరుతో కాలయాపన చేస్తున్న ఆర్‌అండ్‌బి అధికారులపై జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు ఈశ్వరప్ప, ఆనందు, డీలర్ నాగన్న, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ళు అరెస్టు

–రూ.25,000 స్వాధీనం –ముగ్గురిపై కేసు నమోదు

**మాధవరం(మంత్రాలయం), 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు మాధవరం ఎస్ఐ దండగాల కిరణ్‌బాబు సోమవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు మాధవరం గ్రామానికి చెందిన పైబావి కొండయ్య, ఈడిగ కొండయ్య, నాగలాపురం గ్రామానికి చెందిన బోయ నరసప్ప అనే ముగ్గురు వ్యక్తులు గ్రామ సమీపంలో ఉన్న నరసప్ప గుడివద్ద అందర్ బాహర్ అడుతుండగా రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వీరివద్ద నుండి రూ.25,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీరి ముగ్గురిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. వీరివెంట సిబ్బంది వీరాంజినేయులు, రామకృష్ణ, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బాలికల కళాశాలలో కాకుండ వేరేచోట క్లాసులు నిర్వహించాలి

**ఆదోని రూరల్, జూన్ 12, ప్రభాతవార్త :** డివిజన్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆదోనికి రావడం సంతోషకరమని కానీ క్లాసులు ప్రభుత్వ బాలికల కాలేజీలో కాకుండ వేరేచోట నిర్వహించాలని డిఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్‌లు అన్నారు. సోమవారం డిఎస్‌ఎఫ్ ఆద్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల కళాశాలలో తరగతులు నిర్వహించడం వల్ల అక్కడ చదువుతున్నటువంటి బాలికలకు ఇబ్బందికరంగా ఉంటుందని కావున అమ్మాయిలను దృష్టిలో ఉంచుకుని డిగ్రీ క్లాసులు గర్ల్స్ కళాశాలలో కాకుండ వేరేచోట నిర్వహించాలన్నారు. తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంతభవనాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో డిఎస్‌ఎఫ్ నాయకులు అరుణ్, హరికృష్ణ, గోపి, విక్రమ్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరను తలపించిన.. పుట్టినరోజు వేడుకలు..!

(మొదటి పేజీ తరువాయి ) :

నన్ను ఆశీర్వదించండి ఇంతమంది నాపై నా కుటుంబంపై నమ్మకం పెట్టుకుని వేలమంది స్వచ్ఛంధంగా నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఆస్తులను సంపాదించిన వారికన్నా ఆప్తులను సంపాదించిన వారు మిన్న అటువంటి అదృష్టం మీద్వారా నాకు కలిగినందుకు మీ అందరికి రుణపడి ఉంటానని తెలిపారు. విచ్చేసిన వారందరికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఇదిలా వుండగా ఏ పార్టీ టికెట్ తీసుకోకముందే వేలమంది స్వచ్ఛంధంగా వచ్చారంటే..ప్రధాన పార్టీల నుండి టికెట్ తెచ్చుకుంటే..ఇక ఆదోని ప్రజలు శ్రీకాంత్‌రెడ్డికి బ్రహ్మారథం పడతారేమోనని రాజకీయ విశ్లేషకులు..ఇటు విపక్ష నాయకులు చెవికొరుక్కుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిసి జాయింట్ సెక్రటరీ రాజు, సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు, బసాపురం గ్రామ ప్రజలు, శ్రీకాంత్‌రెడ్డి అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వానరం దాహర్తి తీర్చిన పోలీసన్న

(మొదటి పేజీ తరువాయి ) :

సార్ అన్నరీతిలో చూపులతోనే ఒక్క లుక్ ఇచ్చింది. స్థానిక పోలీసుస్టేషన్‌లో పని చేస్తున్న ఎఎస్సై మాదన్న తాగునీటి కోసం వానరం పడుతున్న అవస్థను గమనించి తమ వద్ద ఉన్న నీటి సీసాను కోతినోటికి అందించి దాహర్తిని తీర్చారు. హమ్మయ్య పోలీసన్న చలువ వల్ల తాగడానికి దొరికిన నీళ్లను తాపిగా తాగి ఆనందంగా పిల్లతో సహ వానరం చల్లగా జారుకుంది. మూగజీవి అయిన కోతికి నీటిని అందించి మానవత్వం చాటుకున్న ఎఎస్సై మాదన్నను పలువురు అభినందించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు నీటితోట్లను ఏర్పాటు చేసి మూగజీవుల దాహర్తిని తీరుస్తారని ఆశిద్దాం.

## ఫిర్యాదుదారులతో మర్యాదగా ఉండాలి

**కర్నూలు జూన్ 12, ప్రభాతవార్త :**

పోలీసు సేషన్‌లకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల పోలీసులు మర్యాదగా వ్యవమరించాలని కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఆదేశించారు. సోమవారం కర్నూలు పోలీస్ రేంజ్ కార్యాలయం నుండి కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాల ఎస్పీలతో ఆయన వీడియో కాన్ఫరెన్సులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి మాట్లాడుతూ ...మహిళా పోలీసులను సమన్వయం చేసుకుని మహిళలపై నేరాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే పిటీషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఎన్నికలు రాబోతున్నాయని శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా సమస్యాత్మక గ్రామాల పై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు. రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలన్నారు. ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఈ విడియో కాన్ఫరెన్సులో కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, నంద్యాల జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి , కడప జిల్లా ఎస్పీ కే.కే.ఎన్.అన్బురాజన్, అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు, అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీ లు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## మాఫియా ప్రభుత్వ వైసిపిని సాగనంపాలి

– సంపద సృష్టించే టిడిపిని గెలిపించుకోవాలి
– రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ బివి, సోమిశెట్టి ఆరోపణ

**ఎమ్మిగనూరు, జూన్ 12, ప్రభాతవార్త:** దేశంలో వైసిపి ప్రభుత్వం ఏపిలో మాఫియా ప్రభుత్వం ఏర్పడిందని ఇలాంటి పార్టీని తరిమికొట్టి సంపద సృష్టించి పేదలకు పంచే పార్టీ టిడిపి అని రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ బివి జయనాగేశ్వర్‌రెడ్డి, సోమిశెట్టి అన్నారు. ఈ ఎసందర్భంగా వారు మాట్లాడుతూజాతీయ టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని మెమోరియల్ హాల్‌నందు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటినుండి ఎక్కడ చూసినా, అవినీతి అరాచకాలు, దౌర్జన్యాలు, భూకబ్జాలు, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియాగా ఏర్పడి రాష్ట్రంలో ప్రజలకు విసుగు చెందేవిధంగా తయారయ్యిందని వైసిపి నాయకులపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని కావున కార్యకర్తలు, నాయకులు ప్రతిఒక్కరూ కర్నూలు జిల్లాలో ఒక ఎంపి సీటు, 7 ఎంఎల్ఏ స్థానాలను గెలిపించుకొని చంద్రబాబునాయుడిని సిఎంగా చేయాలని దశ, దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు, మండలం, నాయకులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి 500 మందితో చేరిన గురురాజ్ నెట్‌వర్క్ అధినేత

**ఎమ్మిగనూరు, జూన్ 12, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని నందవరం మండలం గురురాజ్ దేశాయ్ నెట్‌వర్క్ అధినేత దాదాపు 500 మందితో మాజీ ఎంఎల్ఏ డాక్టర్ బివి జయనాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. మాజీ ఎంఎల్ఏ స్వగృహం నందు పార్టీలోకి చేరుతున్న కార్యకర్తలతో కలిసి పట్టణంలో ప్రధాన రహదారుల వెంబడి ర్యాలీగా ఇంటికి చేరుకొని జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బివికి గజమాలతో సన్మానం చేశారు. వీరికిపార్టీ సిద్ధాంతాలు తెలిపి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా బివి మాట్లాడుతూ నందవరం మండలంలోని ప్రతి కార్యకర్త నుండి నాయకుల వరకు సైనికుల్లా తీర్చి దిద్దుకొని పార్టీ విజయానికి తోడ్పడాలన్నారు. గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలను చూసి చలించి గతంలో టిడిపి చేసిన అభివృద్ధి తప్ప వైసిపి ప్రభుత్వంలో లేదని నవరత్నాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చాదని మినీ మహానీడులో చంద్రబాబునాయుడు మినీ మేనిఫెస్టో చేసిన వెంటనే ఆకరిషతులై పేదప్రజలకు సమన్యాయం జరుగుతుందని ఆశించి పార్టీలో చేరామన్నారు. బివిని ఎంఎల్ఏగా గెలిపించేవరకు పట్టుదలతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందవరం మండలం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

**కొత్తపల్లి జూన్12, ప్రభాతవార్త ;** వివాదాలకు పాల్పడకుండ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆత్మకూరు సీఐ సుబ్రహ్మణ్యం అన్నారు. ఆయన మండలం లోని శివపురం గ్రామంలో ఇరువురి వివాదంగా మారిన కొలనుభారతి ఆర్చి స్థల నిర్మాణ సమస్యను సోమవారం ఆయన పరిశీలించారు. ఇరువురికి సర్దిచెప్పడంతో గ్రామస్థులు ఆర్చి నిర్మాణపనులను ప్రారంభించారు. వివాదాలకు పాల్పడకుండ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన గ్రామస్థులకు సూచించారు.

## ఫర్టిలైజర్స్‌షాపుల పై చర్యలు తీసుకోవాలి

**పత్తికొండ, జూన్12, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణం మరియు మండలంలో విత్తనాలు, బయో మందులు విక్రయిస్తున్న ఫర్టిలైజర్స్ షాపుల పై చర్యలు తీసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సి.సి.రంగన్న, లీగల్ అడ్వకేట్ భాస్కర్ ఆర్డీవో మోహన్‌దాస్‌కు వినతిపత్రం అందించారు. పత్తికొండ పట్టణంలో ఫర్టిలైజర్స్ షాపుల పైన వ్యవసాయాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహిరస్తున్నారని ఫర్టిలైజర్స్ షాపుల్లో బిల్లులు ఇవ్వడకుండా తెల్ల కాగితాల మీద బిల్లులు రాసిస్తున్నరన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు తరువాత కంప్యూటర్ బిల్లులు ఇవ్వకుండా విక్రయాలు జరుపుతున్న ఫర్టిలైజర్స్ షాపుల పై స్థానిక వ్యవసాయాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నారని ఆరోపించారు. స్తానిక ఏడీ కార్యాలయంలో ఉండకుండా క్యాంప్‌ల పేరుతో తిరుగుతూ తన పరిధిలో ఉన్న ఫేస్ యాప్‌లో అటెండెన్స్ వేసుకుని బయట క్యాంప్‌ల పేరుతో తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. కర్నూలు నుండి పత్తికొండకు తిరుగుతూ మధ్యాహ్నం 3గంటలకే విధులు ముగించుకుని కార్యాలయానికి తాళంవేసి వెలుతున్నారని ఆరోపించారు. ఎవరైనా అడిగితే క్యాంప్‌కు వెళ్లారని సిబ్బంది సమాధానం చెబుతున్నరన్నారు. పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలో పుట్టగొడుగుల్లా ఫర్టిలైజర్స్ షాపులు విచ్చలవిడిగా వెలిశాయన్నారు. లైసెన్స్ రెన్యూవల్ కోసం వచ్చిన దుకాణ యజమానుల ఇచ్చే మాముళ్లతో జేబులు నింపుకుంటున్నరన్నారు. రైతులు విత్తనాల కోసం షాపుల దగ్గరకు వెళితే తెల్లపేపర్ల మీద బిల్లులు రాసిస్తున్నా పట్టించుకోకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఫర్టిలైజర్స్ షాపుల ఎదుట ఎమ్మార్పీ ధరల పట్టికలు అతికించడం లేదన్నారు. స్టాక్‌పాయింట్లను కూడా తనిఖీ చేయడంలేదన్నారు. ఇలాంటి అధికారుల పై జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించాలని ఆర్డీవోకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఫర్టిలైజర్స్ షాపుల పై చర్యలు తీసుకోకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

## హెచ్ ఉపేంద్రకు సన్మానం

**తుగ్గలి, జూన్ 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చిన హెచ్‌ఎం ఉపేంద్రకు ఆ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గుంత రఘు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే విద్యార్థులకు హెచ్‌ఎం ఉపేంద్ర, విద్యాకమిటీ చైర్మన్ రఘుల చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాకమిటీ చైర్మన్ మాట్లాడుతూ సిఎం జగన్ పేద విద్యార్థులకు జగనన్న అమ్మఒడి పథకం కింద పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ప్రతి ఏటా రూ.15వేలు తల్లి ఖాతాలో జమ చేస్తున్నారన్నారు. అలాగే జగనన్న విద్యాకానుక, గోరుముద్ద, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చేశారన్నారు. డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ 8వ తరగతి విద్యార్థులకు, టీచర్లకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జగనన్న విద్యాదీవెన ద్వారా పూర్తిగా ఫీజురీయింబర్స్‌మెంట్ లాంటి పథకాలను మరెన్నో ప్రవేశపెట్టి నిరుపేద విద్యార్థులు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో సిఎం వారికి అండగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అతిసార పక్షోత్సవాలు

**శిరివెళ్ల, జూన్ 12, ప్రభాతవార్తః** మండల కేంద్రంలోని స్థానిక వైద్యశాల నందు ఈనెల 5వ తేది నుంచి 10వ తేది వరకు అతిసార పక్షోత్సవాలు జరుగుతాయని డా.విజయ్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా అతిసారా పక్షోత్సవాలపై అంగన్‌వాడీ అశా, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డయేరియా వ్యాధి 5 సంవత్సరాల్లోపు పిల్లల్లో సాధారణంగా వస్తుందని కలుషిత నీరు, ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత లేకపోవడం వల్ల ఈవ్యాధి వస్తుందని తెలిపారు. బ్యాక్టీరియా ప్రోటోజోవా ఇన్‌ఫెక్షన్ వల్ల రావచ్చని తెలిపారు. కాళ్లుపిక్కుపోయి ఉండడం, చర్మం లాగినప్పుడు మెల్లగా వెళ్లడం, అపస్మారకంగా ఉండి ద్రవహారాలు తీసుకోలేకపోవడం, నోరు తడి ఆరిపోవడం, దాహం అధికంగా వేయడం లాంటి లక్షణాలు కనిపిస్తే డాక్టరు పర్యవేక్షణలో చికిత్స తీసుకోవాలన్నారు. ముఖ్యంగా తల్లులకు ఓఆర్‌ఎస్ ద్రవాన్ని తయారుచేసుకునే విధానాన్ని తెలియజేసి వ్యాధిపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. మొదటి అరునెలల వరకు కేవలం తల్లిపాలు పట్టించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ అఫీసర్ రాంమోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్లు రవి, లక్ష్మీదేవి, ఆరోగ్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాము హార్ట్ అండ్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, జూన్12, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట వద్ద రాము హార్ట్ అండ్ మల్టీస్పెషాలిటీ ప్రైవేట్ ఆసుపత్రిని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన ఏయే వైద్య పరీక్షలు చేపడతారో సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రామపక్కీరను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం డాక్టర్ రామపక్కీర శాలువ కప్పి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రముఖ గుండె నిపుణులు డాక్టర్ రామపక్కీర అవుకు మండలం చెన్నంపల్లె గ్రామ ప్రాంత వాసి అని ఎంతో పేదరికం నుండి ఉన్నతస్థాయికి చేరుకుని ఈ రోజు ప్రముఖ సీనియర్ గుండె నిపుణులుగా పేరు తెచ్చుకోవడం జరిగిందన్నారు. కాబట్టి పేద ప్రజల ఆర్థిక పరిస్థితి డాక్టర్‌కు స్వయంగా తెలుసు కాబట్టి ఇక్కడి పేద ప్రజలకు అందుబాటులోనే వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చు ఉంటుందని ఆయన తెలియజేశారు. డాక్టర్ రామపక్కీర ఎంతో మృదుస్వభావి అని బనగానపల్లె పట్టణంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల నుండి మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, 16వ వార్డుమెంబర్ టి.జి.వెంకట్రామిరెడ్డి, దాల్ పక్కీరా, పాపిరెడ్డి రామసుబ్బారెడ్డి, బచ్చు రమేష్, గులాంనబీపేట రాజారెడ్డి, ఆదిఉసేన్, ముర్తుజా ఉసేన్, విఘ్నేష్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పశుబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**చాగలమర్రి, జూన్12, ప్రభాతవార్త:** పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం వైఎస్సార్ పశుబీమా పథకాన్ని అమలు చేసిందని దీనిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు వరప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక పశువైద్యశాలలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం పశువులు, గేదెలు, ఎద్దులు, గొర్రెలు, మేకలు మొదలైనవి ప్రమాదవశాత్తూ మరణిస్తే లేదా వివిధ వ్యాధుల కారణంగా మరణిస్తే ఈ పథకం వర్తిస్తుందన్నారు. రైతులు మరియు కాపారుదారులు లబ్ధిదారుల వాటా కింద 20శాతం ప్రీమియం మాత్రమే చెల్లించాలని ఈ పథకం మూడేళ్లపాటు అమలవుతుందన్నారు. బీమా పథకం కింద ఎస్సీ, ఎస్టీ నిరుపేద లబ్ధిదారులకు 20శాతం వాటాను చెల్లించాల్సి ఉండగా ఇతర వర్గాల వారు 50శాతం ప్రీమియం వాటాను చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే పేద రైతులు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన రైతులు, సంకరజాతి పశువులకు ఒక్కొక్క దానికి రూ.384ల చొప్పున మూడేళ్లకు కలిపి ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. విదేశీ పశువులు అయితే తమ వాటా కింద రూ.480లు చెల్లించాలన్నారు. ఈ వర్గాలకు చెందని రైతులు సంకరజాతి పశువులకు ఒక్కొక్క దానికి రూ.960లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ పాలసీలో సంకరజాతి పశువులు, గేదెలు, ఎద్దులు నష్టపోతే ఒక్కొక్కదానికి రూ.30వేలు చొప్పున పరిహారం అందజేయనున్నట్లు విదేశీ పశువులు, ఆవులు, గేదెలు, ఎద్దులకు రూ.15వేలు చొప్పున పరిహారం అందిస్తారని గొర్రెలు, మేకలు అయితే ఒక్కొక్క దానికి రూ.6వేలు చెల్లిస్తారన్నారు. ఈ పథకంలో ఒక్కో రైతు కుటుంబం ఐదు పశువులు లేదా గేదెలు లేదా ఎద్దులు లేదా 50 వరకు గొర్రెలు, మేకలను బీమా పథకం కోసం నమోదు చేసుకోవచ్చన్నారు.

## బడి ఈడు పిల్లలు బడి బయట ఉండరాదు

### - అదికారులకు కలెక్టరు అదేశాలు



**నంద్యాల, జూన్ 12,ప్రభాతవార్తప్రతినిధి :** బడి ఈడు పిల్లలు ఒక్కరు కూడా బడి బయట ఉండరాదని దానికి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు మనజీర జిలాని సామూన్ అదికారులకు అదేశాలు జారీ చేశారు. సోమవారము వార్తలో ప్రదానంగా బడి ఈడు పిల్లలు బడి బయట అదికమే అనే శీర్శికను ప్రచురించింది. దీనితోపాటు సోమవారము ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవము కావడము కార్మిక శాఖ నేతృత్వంలో ర్యాలీ చేపట్టారు.ఈ ర్యాలీని జిల్లా కలెక్టరు మనజీర జిలానిసామూన్ జెండా ఊపి లాంచనంగా ప్రారంబించారు. ఈర్యాలీ స్థానిక మున్సపల్ కార్యాలయం వద్ద ప్రారంభము అయింది.ఈస ందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ చిన్న పిల్లలు గనికార్మికులుగా కాకుండా బడి బాట పట్టే విదముగా చర్యలు చేపట్టాలని చెప్పారు. అలాగే చిన్న పిల్లలను ఎవాైన పనిలో పెట్టుకున్న సంస్థలపై తనికీలు నిర్వహించి పనిలో పెట్టుకున్న సంస్థలపై కేసులు నమోదు చేయాలని అదేశాలు జారీ చేశారు.బడి ఈడు పిల్లందరూ బడిలోనే వుండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.ఎవరైన పిల్లలు డ్రాఫౌట్స్ ఉంటే వారందరిని గుర్తించి పాఠశాల్లో చేర్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు కార్మిక శాఖ కమీషనరు బషీరున్నిసా బేగం మాట్లాడుతూ ప్రభుత్వం జూన్ మాసాన్ని బాలకార్మిక నిర్మూలపు మాసంగా ప్రకటించిందని చెప్పారు. కలెక్టరు ఉత్వర్వుల మేరకు ఈమాసం మొత్తం వివిద శాఖల సమన్వయంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలనపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడ్డ సంస్థలపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

## గడ్డివాము దగ్ధం

### - రూ.20,000 ఆస్థినష్టం

**రచ్చుమర్రి(మంత్రాలయం), జూన్ 12,ప్రభాతవార్త :** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధి లోని రచ్చుమర్రి గ్రామంలో గడ్డివాము దగ్ధమైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది.వివరాల మేరకు గ్రామానికి చెందిన వీరేష్‌గౌడ్ అనేరైతు గ్రామంలోని మాధవరం రోడ్డులో పశుగ్రాసం నిమిత్తంవరిగడ్డిని నిల్వ ఉంచాడు. అయితే అకస్మాత్తుగా గడ్డివాముకు మంటలు అంటుకోవడంతో గమనించిన స్థానిక రైతులు నీటితో మంటలను ఆర్పివేశారు.పొలం పనులకు వెళ్ళిన రైతు సమాచారం తెలుసుకొని గడ్డివాము దగ్ధమైనట్లు గమనించాడు. సుమారు రూ.20,000 విలువచేసే గడ్డి కాలిపోయినట్లు రైతు తెలిపాడు.పశుగ్రాసం కాలిపోయిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కుష్టువ్యాధిని సమూలంగా నిర్మూలిద్దాం -జిల్లా కలెక్టరు



**నంద్యాల హాస్పటల్, జూన్ 12, ప్రభాతవార్త:** కుష్టువ్యాధిని సమూలంగా నిర్మించాలని సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటినరీ హాల్‌లో జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఈనెల 26వ తేది నుంచి వచ్చేనెల 16వ తేది వరకు జరుగు కుష్టువ్యాధి గుర్తింపు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, కరపత్రాలను అవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు టి నిశాంతి, జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డా.బాలాజీ, జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటి సిఇఒ సుబ్బారెడ్డి, సంబంధిత కుష్టు విభాగపు డిపార్టుమెంటు అధికారులు టి విజయ్‌కుమార్, గంగాధర్, టి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరుడిని దర్శించుకున్న మైలవరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు



**కొత్తపల్లి జూన్12,ప్రభాతవార్త ;** సప్తనదుల సంగమేశ్వర క్షేత్రన్ని సోమవారం విజయవాడ డివిజన్ మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ సతీమణి శిరీష ,ఆయన కు మారుడు ధీమంత్ సాయి దర్శించుకున్నారు. ఆలయ పురోహితులు తెలకపల్లి రఘ ఖరామశర్మ సాంప్రదాయ బద్ధంగా వారికి స్వాగతం పలికారు. వేపాదారు శివలి ంగానికి నదీజలాలతో జలాబిషేకము,కుంకుమార్చన,పుష్పార్చన,రుద్రాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ విశిష్ట త గురించి వారికి వివరించారు. సోమవారం కావడంతో భక్తులు సంగమేశ్వరానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## విద్యాకానుక కిట్ల పంపిణి



**అవుకు,జూన్12,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను మండల అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అవుకు మండల ఎంఈవో శ్రీధర్‌రావు,జెడ్పీహెచ్ఎస్ బాలికల ప్రధానోపాధ్యాయుడు నాగార్జునరెడ్డి మరియు జెడ్పీహెచ్ఎస్ బాలుర ప్రధానోపాధ్యాయుడు సింగయ్య,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మరియు సీఆర్పీలు బాషా,శ్రీను,ఓబులేసు, సుబ్బరాయుడు(ఎంఐఎస్),ఏ.సి.రామకృష్ణలు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని ఆయా పాఠశాలల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల్లో గ్రామ పెద్దలు మరియు పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో కిట్ల పంపిణీ చేపట్టారు.

## వైఎస్సార్ మొదలుపెట్టిన పాలిటెక్నిక్ కాలేజీని జగనన్న పూర్తి చేశారు : మంత్రి బుగ్గన

### :- విరుపాపురంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని మంత్రి బుగ్గన చేతుల మీదుగా ప్రారంభం

**ఆదోని రూరల్,జూన్ 12,ప్రభాతవార్త :** ఆదోనిలో జరిగిన అబివృద్ధి కార్యక్రమాలు,ప్రారంభోత్సవాల్లో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మమేకమయ్యారు. విరుపాపురం గ్రామంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ రూ.8కోట్లతో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన కళాశాల రాకతో యువతకు విద్యావకాశాలు మరింత మెరుగు పడాలని మంత్రి ఆకాంక్షించారు. 2009లో వైఎస్సార్ పాలనలో మంజూరుకు నోచుకుని ఇప్పుడు ఆయన తనయుడు వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పూర్తి చేసుకుని ప్రారంభించుకోవడం గొప్ప విషయంగా మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధిపై ప్రతిపక్ష నాయకులు వారికి అనుకూలంగా వ్యవహరించే అనుకూల మీడియా ద్వారా అబద్దాలను ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఆదోనికి పాలిటెక్నిక్ కాలేజీ,మెడికల్ కాలేజీలు రావడం అభివృద్ధి కాదా..?అని ప్రతిపక్షాలను మంత్రి బుగ్గన ప్రశ్నించారు. పాఠశాలలు,ప్రభుత్వ భవనాలను సరికొత్తగా నిర్మించడం వాటిలో వసతులు మెరుగుపరచడం అభివృద్ధిలో భాగం కాదా..అన్నారు. వాస్తవాలు తెలిసిన ప్రతిఒక్కరు,ప్రజలు స్వచ్ఛంధంగా తిరిగి ప్రశ్నించాలని ప్రతిపక్షాల దుష్ప్రచారాలను అడ్డుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా ఎదిగేందుకు ముఖ్యంగా మహిళలను ప్రోత్సహిస్తున్నది వైఎస్ జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. మరుగుదొడ్లు,మంచినీరు లేని పాఠశాలలు సహా మొత్తం 40వేల స్కూళ్లు కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం గర్వకారణమన్నారు. జీఐఎస్ సమ్మిట్ సాక్షిగా ఎంతోమంది పారిశ్రామిక వేత్తలు రూ.లక్షల కోట్లు పెట్టుబడులు ఏపిలో పెట్టడానికి వచ్చామని స్వయంగా ప్రకటించడం ప్రతిపక్షం కళ్లు మూసుకున్నట్లు నటించినా ప్రజలు కళ్లారా చూస్తూ అంతా గమనిస్తున్నారన్నారు. అనంతరం పట్టణంలోని మున్సిపల్ స్కూల్‌లో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు.



**డివిజనల్ ఉప ఖజానా కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి బుగ్గన :** పట్టణంలో ఆధునిక సదుపాయాలతో నిర్మించిన డివిజనల్ ఉప ఖజానా కార్యాలయాన్ని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సోమవారం ప్రారంభించారు. ఆర్థిక శాఖశాఖ నిధుల ద్వారా మొదటి,రెండో ఫేజ్‌లలో రూ.1.08కోట్లు వెచ్చించి నిర్మించుకోవడం వలన ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసినట్లయిందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సృజన,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,ఎమ్మెల్సీ మధుసూదన్,సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్,మున్సిపల్ చైర్మన్ శాంత తదితరులున్నారు.

## పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం



**చాగలమర్రి,జూన్12,ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు.సోమవారం చాగలమర్రి పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు వైసీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ బాబులాల్,ఎంపిపి వీరభద్రుడు,కన్వీనర్ కుమార్‌రెడ్డి, నాయకులు,కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా నాయకులు,కార్యకర్తల మధ్య కేక్‌కట్‌చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.అలాగే ఇంటింటికి తిగిరి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేకనే ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నరన్నారు.ఎవరెన్ని ఆరోపణలు చేసినా సంక్షేమ పథకాలను కొనసాగించి తిరిగి 2024లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికవుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోహేల్,మండల ఉపాధ్యక్షులు రఫీ,ఎంపిటిసిలు పత్తి నారాయణ,లక్ష్మిరెడ్డి, ఫయాజ్, చక్రంబీడీ షబ్బీర్,మార్కెట్‌యార్డు డైరెక్టర్ జావీద్,మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రవి,జగదీశ్వరరెడ్డి,వెంకటరమణ,ఆర్ఎస్ఎస్ రమణ,నాయబ్‌రసూల్,నాగేంద్ర కుమార్,రమణారెడ్డి,బాబు,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ,మనోహర్‌రెడ్డి, ఇబ్రహీం,కొండయ్య,తహసీల్దార్ విజయ్‌కుమార్,పలు శాఖల అధికారులు,ఏఈలు, సచివాలయ సిబ్బంది,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మీ ఎమ్మెల్యేకు సమాచారం ఇచ్చాం..

## మీకు తెలియదా...

### - మల్లికార్జున రిజర్వాయర్ సర్వేను అడ్డుకున్న రైతులు

### - సర్వే సామగ్రిని స్వాధీనం చేసుకున్న రైతులు



**మిడుతూరు, జూన్12, ప్రభాతవార్త ;** మండలంలోని చింతపల్లి గ్రా మజారా గ్రామమైన కాజీపేట గ్రామ పరిధిలో నూతన మల్లికార్జున రిజర్వాయర్ కోసం డీపీఆర్ సర్వేను రైతులు అడ్డుకున్నారు. మండలంలోని దేవనూరు, చింతపల్లి, కాజీపేట, గుడిపాడు గ్రామాల పరివాహక ప్రాంతాల్లో 15.7 నీటి సామర్థ్యంతో మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణం జరగబోతున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. దీనికి సంబంధించిన డీపీఆర్ సర్వే కోసం ప్రభుత్వం రూ.1.89 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. దీంతో ఈ ప్రాంతాల్లో గ్రామాలు, సారవంతమైన పొలాలు ముంపున గురవుతాయని ప్రజల్లో, రైతుల్లో ఆందోళన మొదలయ్యింది. ఇటీవల ఆయా గ్రామాల రైతులు ప్రజలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట మల్లికార్జున్ రిజర్వాయర్ వద్దు అంటూ ధర్నా చేపట్టారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తహసీల్దార్ సిరాజుద్దీన్ హామీ ఇచ్చారు. మరోవైపు గడపగడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తొగరు ఆర్థర్ దృష్టికి రైతులు తీసుకెళ్లగా ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌తో చర్చిస్తామని హామీ ఇచ్చారు. అయితే సోమవారం డీపీఆర్ సర్వే సిబ్బంది కాజీపేట పరిధిలో సర్వే చేస్తుండగా రైతులు అడ్డుకొని ఇక్కడ సర్వే చేయకండి అంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. కొద్దిసేపు రైతులు సిబ్బంది మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కాగా డీపీఆర్ కాంట్రాక్టర్ రైతులతో ఫోన్‌లో మాట్లాడుతూ ఈ విషయం మీ ఎమ్మెల్యే తొగరు ఆర్థర్కుఉ సమాచారం ఇచ్చామని, ఈ విషయం మీకు చెప్పలేదా అని ప్రశ్నించారు. మాకు ఎవరూ చెప్పలేదు. మేము సర్వే చేయనీయమంటూ సిబ్బందిని అక్కడి నుంచి పంపించి వేశారు. సర్వే సామగ్రిని రైతులు స్వాధీనం చేసుకొని ఒక గదిలో భద్రపరిచారు. ఎటు తేల్చుకోలేక సర్వే సిబ్బంది అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈనెల 5వ తేదీ నుంచి డీపీఆర్ సర్వే జరుగుతున్నట్లు తెలెఇసింది. మరి సర్వే ముందుకు సాగుతుందా... లేదా పెద్దలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో, రైతులు ఆయా గ్రామ ప్రజలు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం



స్పందనలో అర్జీలను స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనరు

**కర్నూలు మున్సిపల్, జూన్ 12, ప్రభాతవార్త:** కర్నూలు నగర పాలక సంస్థ నందు కమిషనర్ భార్గవ్‌తేజ అధ్యక్షతన స్పందన కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కమిషనరు మాట్లాడుతూ స్పందనకు వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజాసమస్యల వినతుల్లో కొన్ని బృందావని కాలనీకి చెందిన బాలరాజు, ఇతరులు తమ వీధి యందు ఉన్నటువంటి మెయిన్ నీటి పైపులైన్‌కు మున్సిపాలిటి సరఫరా లేనందున తామందరం తీవ్ర ఇబ్బందులు పడుతన్నామని తగు పరిష్కార చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనరును కోరారు. ప్రకాష్‌నగర్‌కు చెందిన రామస్వామి ప్రకాష్‌నగర్-నేతాజీ సర్కిల్ వద్ద ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అవి జరగకుండా వాహనాలు నెమ్మదిగా వాహనాలు వెళ్లెందుకు స్పీడ్ బ్రెకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. శాంతినగర్‌కు చెందిన రఘునాథరావు తమ వీధి యందు సరైన రోడ్డు, మురుగునీటి వ్యవస్థ లేనందున తీవ్ర ఇబ్బంది కలుగుతుందని సమస్యకు తగు పరిష్కారం చూపాల్సిందిగా కమిషనరును కోరారు. రాయలసీమ గ్రామీణ బ్యాంకు ఎంప్లాయిస్ హౌసింగ్ కాలనీకి చెందిన శ్రీనివాసులు ఇతరులు రాజీవ్ గృహకల్ప హౌసింగ్, కాలనీ డ్రైవర్స్ కాలనీలో మురుగునీరు తమ ప్లాట్ల యుందు చేరుతుందని దీని నివారణకు చర్యలు తీసుకోవాలని కమిషనరును కోరారు. మారుతీనగర్‌లో గల జూడిషియల్ ఎంప్లాయిస్ కాలనీకి చెందిన శ్రీచాంద్‌వుస్సేన్ ఇతరులు తమ వీధి యందు రోడ్డు, కాలువలు లేకపోవడం ద్వారా చాల ఇబ్బందులు పడుతున్నామని సత్వరమే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనరును కోరారు. కార్య క్రమంలోనగర పాలక ఎస్ఈ వేణుగోపాల్, ఇంచార్జీ సిటీ ప్లానర్ మోహన్‌కుమార్, ఎంహెచ్ఓ విశే ్వశ్వర్‌రెడ్డి, మేనేజరు చిన్నరాముడు, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, ఇతర సిబ ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం మరెందరికో ప్రాణదానం : జిల్లా కలెక్టరు డా.మనజీర్






**నంద్యాల, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాల్లో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని రక ్తదానం మరెందరికో ప్రాణదానం కల్పిస్తుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమం అనంతరం అంతర్జాతీయ రక్తదినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 14 నుంచి నిర్వహించే స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాల్లో ప్రతిఒక్కరు పాల్గొనాలని సూచించారు. స్వచ్ఛంద రక్తదాన ఉద్యమానికి మద్దతుగా ఆళ్లగడ్డ, బేతంచెర్ల, నంద్యాల తదితర మండల కేంద్రాల్లో స ్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రక్తదాన దినోత్సవాన్ని పురష్కరించుకొని రెడ్‌క్రాస్ అద్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు జిల్లా చైర్మన్ దస్తగిరి తెలిపారు. జిల్లా అధికారుల చేత స్వచ్ఛంద రక్తదాన ఉద్యమానికి మద్దతుగా జిల్లా అధికారులందరు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో డిఆరో ్వ పుల్లయ్య, జిల్లా లెప్రసి అధికారి డా.బాలాజీ, డిసిహెచ్ఎస్ డా.జప్రుల్లా, కోశాధికారి నాగేశ్వర్‌రావు, సభ్యులు ఉస్మాన్‌బాషతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా స్పందన వచ్చిన వారికి అన్నదాన భోజనాలు ఏర్పాట్లు చేశారు.

## పేదల సొంతింటి కల..కలగానే మిగిలిపోతుంది..!

### - మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి

**పెద్దకడుబూరు,జూన్ 12,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేదల సొంతింటి కల..కలగానే మిగిలిపోయిందని..మంత్రాలయం టిడిపి ఇంచార్ ్జ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో జగనన్న కాలనీని తెదేపా ఇంచార్ ్జ పాలకుర్తి తిక్కారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది జగనన్న కాలనీ కాదు..జలగల కాలనీ అని ఎద్దేవ చేశారు. గ్రామానికి 2కి.మీల దూరంలో జగనన్న ఇల్లు నిర్మించడం జరుగుతుందని అయితే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రం మొత్తం పేదప్రజలకు ఇల్లు కట్టించాలని కలలు కనడమే సరిపోయిందన్నారు. పెద్దకడుబూరు మండలంలో జగనన్న కాలనీలో చూద్దామన్న ఒక్క ఇటుక కూడ నిర్మించలేని పరిస్థితి ఉందని ఇది వైసిపి నాయకులకు సిగ్గుచేటన్నారు. మండలంలో వైసిపి నాయకులు తమ అనుచరులకు మాత్రమే ఇల్లు కట్టుకునే సదుపాయం కల్పించుకుని వారికి మాత్రమే సొమ్ము చెల్లించే విధంగా అధికారులకు విజ ్ఞప్తి చేస్తున్నారన్నారు. సామాన్య నిరుపేదలైన ప్రజలకు ఏవిధమైన భరోసా ఇవ్వకుండ ఎవరైతే వారి ఇంటి చుట్టూ తిరుగుతూ ఉంటే వారికి మాత్రమే ఇల్లు కట్టుకోవడానికి అనుమతిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసిపి నాయకులు ప్రజల్ని భయబ్రా ంతులకు గురి చేస్తున్నారన్నారు. అనంతరం రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమా కాంత్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రమైన పెద్దకడుబూరులో అభివృద్ధి శూన్య మన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అయితే పులికనుమ వంటి గ్రామం నుంచి సుమారుగా 60కుటుంబాలు టిడిపిలోకి చేరడం జరిగిందన్నారు. ఇది ముమ్మాటికి వైసిపి ప్రభుత్వం నామరూపం లేకుండ అవుతుం దని ప్రజలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. మరికొన్ని నెలల్లో ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించుతారన్నారు. ఈసారి పాలకుర్తి తిక్కారెడ్డిని 10వేల ఓట్ల మెజా ర్టీతో మండల ప్రజలు గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, తలారి అంజి,ఏసేపు, మల్లికార్జున,నరసప్ప,నాయకులు పాల్గొన్నారు.



## నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని మార్చాలని మంత్రికి వినతి



**ఆదోని రూరల్,జూన్ 12, ప్రభాతవార్త :** నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని మార్చాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ పాంశాల నందు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌ని కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వవ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం కృషి చేసిన ప్రభుత్వ అధికారులు,ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిలకు ఆదోని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విద్యాసంవత్సరం నుండి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించి తరగతి గదులు నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కానీ ఒకే భవనమైన ఆదోని బాలికల జూనియర్ కళాశాల నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. బాలికల కోసం ప్రత్యేకంగా నిర్ ్మంచిన జూనియర్ కళాశాల నందు కోఎడు ్యకేషన్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో విద్యార్థినీలు చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కావున బాలికల కళాశాల నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాల తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గౌస్,పవన్,శశి తదితరులున్నారు.

## సామాజిక తనిఖీల్లో రూ.1.15లక్షల అవినీతి



**చాగలమర్రి,జూన్12,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో 17వ సామాజిక తనిఖీ బహిరంగ సభ చర్చను సోమవారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధి అడిషనల్ పీడీ సలీమ్‌బాషా,ఏపీడీ సాంబశివుడు సమక్షంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.7.18కోట్ల పనుల పై దాదాపు పది రోజులపాటు సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందని ఏపీవో నిర్మలాదేవి తెలిపారు.తనిఖీలకు సంబంధించిన బహిరంగ సభల్లో చర్చించడం జరిగిందని వివరించారు.గ్రామాల వారిగా చేపట్టిన సామాజిక తనిఖీ వివరాలను ఎస్ఆర్పీలు,డీఆర్పీలు బహిరంగ సభలో చదివి వినిపించారు.మండల వ్యాప్తంగా చేపట్టిన సామాజిక తనిఖీల్లో మొత్తం రూ.1.15లక్షల అవినీతి బయటపడిదని తెలిపారు.ఉపాధి పనుల్లో రూ.54వేలు,పంచాయతీరాజ్ పరిధిలో రూ.61వేలు అవినీతి బయటపడిందని తెలిపారు.బయటపడిన అవినీతిని రికవరీకి అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి రామిశెట్టి వీరభద్రుడు హాజరయ్యారు.ఈ సభలో ఈవో సుదర్శన్‌రావు,ఏపీవో నిర్మలాదేవి,ఎంపిడివో మహబూబ్ దౌలా,పీఆర్ ఏఈ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు పార్లమెంటు అద్యక్షుని పరామర్శించిన కోఅర్డినేటరు బిసి



**నంద్యాల, జూన్ 12,ప్రభాతవార్తప్రతినిధి :** నెల్లూరు పార్లమెంటు అద్యక్షులు అబ్దుల్ అజీజ్‌ను నెల్లూరు ఒంగోలు జిల్లాతెలుగు దేశం పార్టి కోఅర్డినేటరు బిసి జనార్దనరెడ్డి సోమవారము పరామర్శించారు. నేటి నుండి యువగలము పాదయాత్ర నెల్లూరు జిల్లాలోని అత్మకూరు నియోజకవర్గంలోకి ప్రవేసిస్తున్న దృశ్య అ జిల్లా పార్లమెంటు అద్యక్షుని యువగళములో పాల్గొనాలని కోరారు. ముఖ్యంగా గత కొంత కాలంగా అనారోగ్యముతో బాదపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అబ్దుల్ అజీజ్‌ను కోఅర్డినేటరు పరామర్శించి యువగళంలో ఒక పూట పాల్గొనాలని కోరారు. ఈయన వెంట ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి రాష్ట్ర కార్యదర్శి దామెర్ల సత్యం, నెల్లూరు పార్లమెంటు కార్యదర్శి చేజరల వెంకటేశ్వరరెడ్డిలు ఉన్నారు.

## విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్న సీఎం జగన్ ; సర్పంచ్ ఉషారాణి



**మిడుతూరు, జూన్12, ప్రభాతవార్త ;** మండలంలోని నాగలూటి గ్రామంలో ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ తమ్మిదల ఉషారాణి, సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాడన్నారు. పేద కుటుంబాలకు సైతం ఉన్నత విద్య అందుబాటులో రావడానికి సీఎం ఇప్పటికే ఎన్నో పథకాలు ప్రవేశపెట్టాడన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సీఎం తీవ్ర కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చదువు విషయంలో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో జగనన్న విద్యా జీవనంలో భాగంగా దుస్తులు, పుస్తకాలు, షూష్, ఇతర సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నభిరసూల్, కృష్ణారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, కరీం, ఎల్లారెడ్డి, హెచ్ఎం సుంకన్న, ఉపాధ్యాయులు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**మహానంది, జూన్ 12, ప్రభాతవార్త:** మహానందిలోని శాలివాహన సత్రం నందు వాలంటీర్లకు వందనం అనే కార్య క్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా మహానంది మండలంలోని వాలంటీర్లకు సేవా పురస్కారాలకు ఎంపికైన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో వాలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందజేయాలని వారినుద్దేశించి మాట్లాడారు. అర్హులైన ప్రతిఒక్కరికి జగనన్న ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాలు వాలంటీరి వ్యవస్థ ద్వారా అందజేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. అనంతరం మహానంది క్షేత్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో చేపడుతున్న నూతన వసతి గదుల సమూదాయాన్ని జరుగుతున్న పనులను పరిశీలించారు. మహానంది క్షేత్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఆలయ చుట్టు ప్రాకారం నందు ల్యాండ్ స్కేపింగ్ డ్రైన్ కాల్వలు జరుగుతున్న పనులు పరిశీలించారు. ఆయన వెంట జడ్పీటిసి మహేశ్వర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, గోపవరం పుల్లయ్య యాదవ్, ఆలయ ఇఈ చంద్రశేఖర్‌రెడ్డి, మండల నాయకులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.